19వ వసంతంలోకి
# చురకలు
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల
గురువారం 13 మార్చి 2025 | పేజీలు : 8

## రిటైర్డ్ సింగరేణి కార్మికులకు పదివేల పెన్షన్ ఇవ్వాలి

**-పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 12.** గతంలో రిటైర్డ్ అయిన సింగరేణి కార్మికులకు పదివేల రూపాయల పెన్షన్ ఇవ్వాలని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ అన్నారు. బుధవారం పార్లమెంటులో మరోసారి సింగరేణి కార్మికుల కోసం పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ గళం విప్పారు. సింగరేణి రిటైర్డ్ కార్మికుల పింఛన్ పెంచాలని డిమాండ్ చేశారు. 35 ఏళ్ల క్రితం కాకా వెంకటస్వామి గారు ప్రవేశపెట్టిన పింఛన్ స్కీమ్ కింద ప్రస్తుతం కార్మికులు కేవలం 1500 మాత్రమే పొందుతున్నారని , ఇది పూర్తిగా అన్యాయమని ఆయన పేర్కొన్నారు. జీవితాంతం దేశానికి వెలుతురు అందించిన కార్మికులు, రిటైర్మెంట్ తర్వాత తగిన గౌరవంతో జీవించాలంటే, వారి పింఛన్ తక్షణమే ?10,000 కు పెంచాలని కేంద్రాన్ని కోరారు పింఛన్ పెంపుతో కార్మికులు గౌరవంగా, ఆర్థిక భద్రతతో జీవించగలరని స్పష్టం చేశారు. సింగరేణి కార్మికుల హక్కుల కోసం పోరాటం కొనసాగుతుందని, వారి త్యాగానికి సరైన గౌరవం ఇవ్వాల్సిన సమయం వచ్చిందని ఎంపీ వంశీకృష్ణ వెల్లడించారు.

# కోర మీసాలు ... తల నీలాలు





- **కోడె మొక్కులు తీర్చుకున్న భక్తులు**

**ధర్మపురి, చురకలు :** శివకేశవుల సన్నిధి, భక్తుల పాలిటి పెన్నిధిగా రాష్ట్రంలో పేరెన్నికగన్న హరిహర క్షేత్రమైన ధర్మపురి పట్టణంలో బుధ వారం భక్తి పారవశ్యం పొంగి పొర్లింది. క్షేత్రంలో నిర్వహిస్తున్న శ్రీ లక్ష్మీనరసింహ (యోగ, ఉగ్రుణ శ్రీ వేంకటేశ్వర స్వాముల బ్రహ్మోత్సవాలలో అంతర్భాగంగా, యోగానంద, ఉగ్ర లక్ష్మీనారసింహ, వేంకటేశ్వర స్వాముల వార్షిక బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని రాష్ట్రం నలు మూలల నుండే కాక, రాష్ట్రేతర సుదూర ప్రాంతాలనుండి కళ్యాణానికి ఏతెంచిన భక్తులు గోదావరి స్నానాదులు ముగించుకుని రాత్రి క్షేత్రంలోనే నిద్రించారు. అలాగే దర్శనాలకై బుధవారం ఉదయాత్పూర్వం నుండే పిల్లా పాపలను చంకలో ఎత్తుకుని, మూటా ముల్లే నెత్తిన ఉంచుకుని జానపద బాణీలలో పాటలు పాడుకుంటూ పరిసరాలను మైమరచి, తరతరాల వారసత్వ ఆచార నేపథ్యంలో క్షేత్రానికి అరుదెంచి, పవిత్ర గోదావరి నదిలో మంగళ స్నానాలను ఆచరించి దైవ దర్శనా లకై బారులు తీరి వివిధ ఆలయా లముందు వేచియున్నారు. అనంతరం ప్రత్యేక పూజాదులలో పాల్గొని స్వామికి పట్టెనా మాలు, కోరమీసాల సమర్పణ, కోడె మ్నెక్కు ఆదిగా మెక్కులు చెల్లించు కున్నారు. తల నీలాలు సమర్పించుకున్నారు. దేవస్థాన పౌరోహితులు పురుషోత్తమాచార్యులు, వేదపండితులు రమేశ శర్మ, ఉప ప్రధానార్చకులు నేరేళ్ళ శ్రీనివాసాచార్య, ముఖ్య అర్చకులు నంబి శ్రీనివాసాచార్య, వివిధ ఆర్చకుల ఆధ్వర్యంలో దేవస్థానం ఈ ఓ, ఈఓ శ్రీనివాస్, సిబ్బంది పర్యవేక్షణలో ప్రత్యేక ఆర్చనలు గావించారు. ముఖ్యంగా ప్రధానాలయ హెూమశాలయందు వాసుదేవ వాచనం, అగ్ని ప్రతిష్ఠ, ద్వాదశాక్షర మంత్రహవనం, గర్భాదాన, పుంసవన, సీమంత, జాతకరణ, నామకరణ, అన్న ప్రాసన, కాలో పయన, ప్రాజాపత్య హవనములు, వైష్ణవ సిద్ధికై వైష్ణత్వ హెూమములు, సమిధల హెూమం, సప్తా వరణ హెూమాలు, పంచసూక హవనాలు, శాంతి హెూమాలను నిర్వహించగా భక్తులు తన్మయత్వంతో భాగస్వాములైనారు. మద్యాహ్నం దేవాలయాలలో ఆళ్వారులకు బలి ప్రదానం, అష్ట దిక్పాలకులకు బలి ప్రదానం, రాగ తాళ యుక్తంగా నిర్వహించారు. పట్టణ పుర వీధులగుండా అందంగా అలంకరించిన ఉత్సవ మూర్తులను ఊరేగించారు. అనంతరం సుదర్శన, విశ్వక్సేన యాగం, సర్వదేవతా ఆవాహ నయాగం, గరుడ హెూమం, వ్యాహృతి హెూమాలు, సర్వదేవతా ఆవాహన యాగం, గరుడ హెూమం, వ్యాహృతి హెూమాలు, బలి ప్రదాన హారతి, మంత్ర పుష్పాది భగవత్సేవా కార్యక్రమాలను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.

ఆశేష భక్త జనం ఈ కార్యక్రమాలను తనివితీరా వీక్షించి తరించారు. క్షేత్రానికి ఎతెంచిన వేలాది మంది భక్తులు దేవస్తానం పక్షాన నిర్వహించిన ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని వినియోగించుకున్నారు. భక్తులు, స్థానికులు అన్నదానానికై బియ్యం, పప్పు, నూనెలు, నగదును అందజేశారు. స్వచ్ఛంద సంస్థల బాధ్యులు భక్తులకు వడ్డనలు చేశారు. ఉచిత అన్న దానికి విశేష స్పందన బ్రహ్మోత్సవాలలో బుధ వారం సుదూర ప్రాంతాల నుండి క్షేత్రానికి వాహనాలు, బస్సుల ద్వారా వేలాది మంది భక్తులు తరలి వచ్చారు. రుచికరమైన వంటలను తిని ఆకలి తీర్చుకుని సంతోషంతో తిరిగి వెళ్ళారు. ఆకట్టుకున్న సంగీత విభావరి శ్రీలక్ష్మీ నరసింహ స్వామి, శ్రీవేంకటేశ్వర స్వాముల బ్రహ్మోత్సవాలలో అంతర్భాగంగా, దేవస్థానం పక్షాన నిర్వహిసున్న సాంస్కృతిక కార్యక్రమాల సందర్భంగా బుధ వారం రాత్రి దేవసానంలో నిశేషప్ప కళా వేదికపై, ప్రముఖ గాయకులు శశికళ బృందం గర్శకుర్తి, డాక్టర్ తిరుమల బృందం కరీం నగర్, శ్రీరాం భట్టార్ హరికథ ఆకట్టుకున్నాయి. సంగీతజ్ఞులను పరవశులు చేశాయి. దేవస్థానం ఆస్థాన సంగీత విద్వాంసులు సంగీతరత్న కొరిడె నరహరి శర్మ నిర్వహించిన కార్యక్రమంలో దేవస్తానం ఈ ఓ శ్రీనివాస్ కళాకారులను సత్కరించారు.





## బీఆర్ఎస్ పార్టీని
# వీడే ప్రసక్తే లేదు

- **హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**



**చురకలు విలేఖరి వీణవంక మార్చి 12:** నా ప్రాణం పోయినా కెసిఆర్ ని, బీఆర్ఎస్ పార్టీని వీడే ప్రసక్తే లేదు.హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఘాటుగా స్పందించారు. కొన్ని యూట్యూబ్ ఛానల్స్ తప్పుడు ప్రచారాలు చేస్తూ తాను పార్టీ మారుతున్నట్లు దుష్ప్రచారం చేస్తున్నాయని ఆయన తీవ్రంగా ఖండించారు. "బీఆర్ఎస్ నా కుటుంబం కెసిఆర్ గారు నా నాయకుడు. ఎప్పటికీ అదే పార్టీ, అదే నాయకుడి వెంట ఉంటా. బీఆర్ఎస్ కి నాకు వున్న అనుబంధాన్ని ఎవరూ తెంచలేరు," అని ధ్వజమెత్తారు. "కొంతమంది నా ప్రజాదరణను చూసి ఓర్వలేక కాంగ్రెస్ పార్టీకి వున్న చేతగాని పరిస్థితిని కప్పిపుచ్చుకోవడానికి ఇలాంటి నీచమైన ప్రయత్నాలు చేస్తున్నారు. కానీ నా రాజకీయం, నా నమ్మకం, నా జీవితం అంతా బీఆర్ఎస్ పార్టీకి అంకితం! అధికారంలో వున్నా, లేకపోయినా నేను కెసిఆర్ గారితోనే ఉంటా!" అని స్పష్టం చేశారు.తనపై తప్పుడు ప్రచారం చేస్తున్న యూట్యూబ్ ఛానల్స్ పై పరువు నష్టం దావా వేయబోతున్నట్లు, అలాగే చట్టపరమైన చర్యలు కూడా తీసుకుంటానని హెచ్చరించారు. "బీఆర్ఎస్ కుటుంబ సభ్యులెవ్వరూ ఇలాంటి అబద్ధాలను -మిగతా 2లో

## ఎల్ఆర్ఎస్ రుసుము
# చెల్లించేలా చర్యలు తీసుకోవాలి



- **విద్యార్థులు పూర్తి సన్నద్ధతతో పరీక్షలు రాయాలి**
- **జగిత్యాల కలెక్టర్ బి.సత్యప్రసాద్**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 12:** ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల రుసుము చెల్లించేలా చర్యలు తీసుకోవాలని, విద్యా ర్థులు పూర్తి సన్నద్ధతతో పరీక్షలు రాయా లని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ తన ఛాంబర్ లో అన్ని మండలాల ఎంపిఓ, మున్సిపల్ కమిషనర్ జిల్లా టౌన్ ప్లానింగ్ అధికారి టీపిఓ, రాబోయే పద వ తరగతి పరీక్షల నేపథ్యంలో విద్యార్థులతో జిల్లా -మిగతా 2లో

## బీఆర్ఎస్ పార్టీని
# వీడే ప్రసక్తే లేదు

మొదటి పేజీ తరువాయి... నమ్మొద్దు. వీటిని ధీటుగా తిప్పికొట్టాలి. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ తిరిగి అధికారంలోకి రావడం ఖాయం!" అని కౌశిక్ రెడ్డి ధీమాగా చెప్పారు.

# సింగరేణి యువ బలగం

**-ఆధ్వర్యంలో నిత్యవసర వస్తువుల పంపిణీ**

**-సింగరేణి యువ బలగం సేవలు అమోఘం మల్రి ఓదెలు**




**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 12:** ఆర్జీ టు ఏరియాలోని ఓసిపి టు లో , ఐఎన్టియుసి రెసిడెన్షియల్ కమిటీ మెంబర్, సీనియర్ మైనింగ్ సర్దార్ గా పనిచేస్తున్న మల్రి ఓదెలు పద్మ 33వ వివాహ దినోత్సవాన్ని పురస్కరించుకొని ముల్కలపల్లి గ్రామంలో నివాసం ఉంటున్న ఒక నిరుపేద మహిళకు ఒక నెలకు సరిపడ నిత్యవసర సరుకులు అందజేయడం జరిగింది. అనంతరం దాత మల్రి పద్మ ఓదెలు మాట్లాడుతూ నెలకు రూ.వంద - ఆపదలో అండ అనే స్ఫూర్తితో నిర్వహిస్తున్న సింగరేణి యువ బలగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమాలను పత్రికల ద్వారా చూసి మేము కుడ భాగస్వామ్యం కావడం చాలా సంతోషంగా ఉందని, మా పెళ్లి రోజు ఒక మంచి జ్ఞాపకంగా మార్చుకోవడానికి కృషి చేసిన సింగరేణి యువ బలగం సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి, ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి, ఐఎన్టియుసి కార్యదర్శి మద్ది రాజు కుమార్ ,రెసిడెన్షియల్ కమిటీ మెంబర్ పెద్ది సమ్మయ్య మరియు సింగరేణి యువ బలగం సభ్యులు బుడిగె క్రాంతి,మేకల మారుతి యాదవ్, పరంశుకం శ్రీనివాస చారి తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఆర్ఎస్ రుసుము చెల్లించేలా చర్యలు తీసుకోవాలి

మొదటి పేజీ తరువాయి.... కోఆర్డినేటర్స్ అధికారులతో జూమ్ మీటింగ్ ద్వారా సమీక్షించారు. అన్ని మండలాల వారీగా ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మున్సిపల్ పరిధిలో ఉన్న ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను ఒక్కో వార్డులో మూడు దరఖాస్తుల చొప్పున ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు రుసుము చెల్లింపు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి ఒక్క పంచాయతీలో ప్రతి రోజు 50 దరఖాస్తులు ఎల్ఆర్ఎస్ రుసుము చెల్లింపులు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఎంపీఓ అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. పదవ తరగతి 2024-25 విద్యార్థులకు జిల్లా కలెక్టర్ వర్చ్యువల్ (జూమ్) సమావేశం ద్వారా విద్యార్థులతో దిశా నిర్దేశం చేశారు. 2024-25 విద్య సంవత్సరం పదవ తరగతి పరీక్షలు రాయబోతున్న విద్యార్థులతో వర్చ్యువల్ (జూమ్) మీటింగ్లో కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు ఎటువంటి భయాందోళన చెందకుండా పదవ తరగతి పరీక్షలను పూర్తి సన్నద్ధతతో ఉపాధ్యాయుల సూచనలు పాటిస్తూ పరీక్షలు రాయాలని, మంచి ఫలితాలను సాధించాలని వారికి సలహాలను సూచనలను ఇచ్చారు.విద్యార్థులందరూ కలెక్టర్ సూచించిన పంచసూత్రాలను పాటించి ఉత్తమ ఫలితాలు సాధించాలని విద్యార్థులకు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సమావేశంలో డిపిఓ మధన్ మోహన్, జిల్లా విద్యాధికారి రాము, టౌన్ ప్లానింగ్ అధికారి శ్రీనివాస్ అధికారులు పాల్గొన్నారు.

# ప్రతి దివ్యాంగుడికి యూ.డి.ఐ.డి నెంబర్ జనరేట్ చేయాలి

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**-సదరం క్యాంపులు సజావుగా జరుగుటకు మౌలిక సదుపాయాలు కల్పించాలి**

**-నిర్ణీత గడువులోగా దుస్తులు నాణ్యంగా కుట్టాలి**

**యూనిక్ డిసేబులిటీ ఐడి జారీ, స్కూల్ యూనిఫాం పై సమీక్షించిన జిల్లా కలెక్టర్**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (పెద్దపల్లి,) మార్చి 12:** ప్రతి దివ్యాంగుడికి యూ.డి.ఐ.డి నెంబర్ జనరేట్ చేయాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో యూనిక్ డిసేబులిటీ ఐడి జారీ, స్కూల్ యూనిఫాం పై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి సమీక్ష నిర్వహించారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, దివ్యాంగులకు యు.డి.ఐ.డి కార్డుల జారీ కోసం సదరన్ క్యాంపు లను పరిమితమైన స్లాట్ లతో ఏర్పాటు చేసుకోవాలని, సదరం క్యాంపుల నిర్వహణ సమయంలో అవసరమైన పరికరాలు వైద్యులు అందుబాటులో ఉండాలని, దివ్యాంగులకు పూర్తిస్థాయిలో వసతులు కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు.జిల్లాలో ఉన్న దివ్యాంగులకు సదరం సర్టిఫికెట్లకు బదులుగా యూనిక్ డిసేబులిటీ ఐడి కార్డులు జారీ చేయడం జరుగుతుందని, ఇది ఇతర రాష్ట్రాలలో కూడా ఉపయోగపడతాయని తెలుపుతూ, వీటి పై అవగాహన కలిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ జిల్లా సంక్షేమ అధికారికి సూచించారు. ఆసుపత్రిలో యూ.డి.ఐ.డీ నిర్ధారణ కోసం అవసరమైన వైద్యులు, పరికరాలు ఉండేలా చూడాలని, క్యాంపు తేదీ రోజు దివ్యాంగులకు కుర్చీలు త్రాగు నీరు ఇటువంటి వసతులు కల్పించాలని అన్నారు. ప్రతి దివ్యాంగుడి యొక్క వైద్యులచే ధృవీకరించిన వైకల్య శాతంతో కూడిన సదరన్ సర్టిఫికెట్ ను యూ.డి.ఐ.డి పోర్టల్ లో నమోదు చేయాలని, దివ్యాంగులకు సంబంధించి ఇతర వివరాలు సంపూర్ణంగా నమోదు చేయాలని అన్నారు. దివ్యాంగులకు యూ.డి.ఐ.డి కార్డు స్పీడ్ పోస్ట్ ద్వారా అందుతుందని అన్నారు. గుడ్డి వారు, లో విజన్, కుష్టి వ్యాధి గ్రస్తులు, వినికిడి సమస్య గలవారు, అంగవైకల్యం గలవారు, మానసిక వైకల్యం గల వారికి వైకల్య శాతాన్ని పరిశీలించి యూ.డి.ఐ.డి కార్డులు జారీ చేయాల్సి ఉంటుందని అన్నారు. నూతనంగా యూ.డి.ఐ.డి కార్డుల కోసం మీసేవ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. నూతనంగా యూ.డి.ఐ.డి కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న వారికి ఆసుపత్రి లో స్లాట్ బుకింగ్ చేసి సమాచారం అందించాలని, నిర్ధారణ పరీక్షలు నిర్వహించిన తర్వాత యూ.డి.ఐ.డి కార్డు జనరేట్ చేయాలని అన్నారు.పాఠశాలలో విద్యార్థులకు అందించే ఏకరూప దుస్తుల పనుల కోసం మహిళా సంఘాలలో గల నైపుణ్యం కలిగిన టైలర్లను గుర్తించాలని, పిల్లలకు నాణ్యమైన స్కూల్ యూనిఫాం అందించాలని అన్నారు. ఏక రూప దుస్తుల కట్టింగ్ కోసం బల్క్ కటింగ్ మిషన్, బటన్ కాజా మెషిన్ ఏర్పాటు చేసుకోవాలని, మండలంలో రెండు మూడు ప్రదేశాలలో స్టిచ్చింగ్ సెంటర్లు ఏర్పాటు చేసి ఏక రూప దుస్తుల కుట్టు పనులు వేగవంతం చేయాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.కాళిందిని, జిల్లా సంక్షేమ అధికారి వేణు గోపాల్, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, అడిషనల్ డి ఆర్ డి ఓ రవి కుమార్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# విధుల్లో అలసత్వం ప్రదర్శించకూడదు

**-ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలి**

**-క్రమశిక్షణ నీ టర్న్ అవుట్ ఫిట్నెస్తో ఆదర్శంగా ఉండాలి**

**-పోలీస్ స్టేషన్ ను దేవాలయంగా చూడాలి**

**-పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 12.** రామగుండం పోలీస్ కమిషనరేట్ హెడ్ క్వార్టర్స్ లో పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పరిధిలోని బ్లూ కోల్ట్స్, పెట్రో కార్ సిబ్బందికి సమావేశం బుధవారం నిర్వహించడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమానికి రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా , (డిఐజీ) హాజరై సిబ్బందికి పలు సూచనలు చేయడం జరిగింది.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.....రామగుండం పోలీస్ కమిషనర్ పరిధిలో చాలా వరకు పారిశ్రామిక ప్రాంతం.. " ఈ ప్రాంతంలో జరిగే ప్రతి విషయం గురించి ప్రతి ఒక్కరికి అవగాహన సమాచారం ఉండాలి. అధికారులు మరియు సిబ్బంది సమన్వయంతో ఒక టీంలో పని చేసినప్పుడే మంచి ఫలితాలు సాధించవచ్చు. నీట్ టర్న్ అవుట్, ఫిట్నెస్ తో, క్రమశిక్షణ తో ఎదుటివారికి ఆదర్శంగా ఉండాలి. వాహనాలు ను కూడా మంచిగా మైంటెనెన్సు చేయాలి. వాహనం మీ రథం లాంటివి అప్పుడు అది మీకు రక్షణ గా ఉంటుంది " అన్నారు. లా అండ్ ఆర్డర్ సమస్యల విషయంలో కమ్యూనల్ సమస్యలనేవి ఒకటి కులాల, మతాల, గ్రూప్ ల మధ్య అలాంటివి మీ పోలీస్ స్టేషన్లో పరిధిలో జరిగినప్పుడు అక్కడ ముఖ్య మైన వారు ఎవరు గుర్తించాలి, కారణాలు తెలుసుకోవాలి వెంటనే సంఘటన స్థలాలను చేరుకోవాలి. ఇక్కడ పరిస్థితులను వెంటనే పై అధికారులకు తెలియజేయాలి.మీరు చేసే డ్యూటీ 24రి7 అప్రమత్తంగా ఉండవలసి వస్తుంది. మీరు ఏదైనా సంఘటనకు సంబంధించి అలసత్వం ప్రదర్శించినట్లయితే లాండ్ ఆర్డర్ సమస్య తలెత్తే అవకాశం ఉంటుందన్నారు. క్రమశిక్షణతో విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించినట్లయితే క్షేత్రస్థాయిలో వారిని గుర్తించి రివార్డులు కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు. విధి నిర్వహణలో అలసత్వం ప్రదర్శించ కూడదు. క్షేత్రస్థాయిలో సిబ్బంది పని చేసినప్పుడే అధికారులకి మంచి పేరు వస్తుందన్నారు.నేరాల నియంత్రణ లో,ప్రాపర్టీ సంబంధిత మరియు ఇతర నేరాల నియంత్రణ లో బ్లూ కోల్ట్స్ మరియు పెట్రో కార్స్ అధికారుల పాత్ర కీలకం అని, డయల్ 100 కాల్ వచ్చినప్పుడు అత్యవసర సమయంలో బాధితులకి వేగవంతమైన స్పందన తప్పక ఇవ్వాలని తక్కువ సమయంలోనే సంఘటన స్థలానికి చేరుకుని సమస్యను పరిష్కరించాలని, సేవలు అందించాలని బ్లూ కోల్ట్స్ మరియు పెట్రో కార్ సిబ్బంది, ప్రజల పట్ల బాధ్యతగా మెలగాలని, అనుక్షణం ప్రజలకు అందుబాటులో ఉంటూ, అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాలని, అత్యవసర సేవలు అయిన రోడ్డు ప్రమాదాలు, అగ్నిప్రమాదాలు, పట్టణాల, గ్రామాలలో జరిగే అవాంఛనీయ సంఘటనలు, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు మొదలైన వాటికి సంబందించిన డయల్ 100 కాల్ ద్వారా సమాచారం అందిన వెంటనే ఆ ప్రాంతంలో అందుబాటులో ఉన్న బ్లూ కోల్ట్స్ సిబ్బంది లేదా పెట్రోల్ వెహికల్స్ సిబ్బంది తక్షణమే స్పందించి తగు చర్యలు చేపట్టవలసిన అంశాల గురించి సూచనలు, ఆదేశాలు జారీ చేయడం జరిగింది. తమ ఏరియా పై సమగ్ర సమాచారం కలిగి ఉండి ఆ ప్రాంత ప్రజల రక్షణకు భరోసా కల్పించాలని అన్నారు.

# ప్రారంభమైన శ్రీలక్ష్మి వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

**-ఆలయం స్వామి వారికి ఉత్సవ మూర్తులకు పంచామృత అభిషేకాలు**

**-ఆలయంలో యజ్ఞం ప్రారంభించిన అర్చకులు**





**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం మార్చి (12) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని వేములకుర్తి గ్రామంలోని అతిపురాతన శ్రీ లక్ష్మి వెంకటేశ్వరస్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. బుధవారం ఆలయంలో యజ్ఞ అర్చకులు చక్రపాణి నర్సింహమూర్తిచార్యులు స్వామివారి మూలవిరాటు,ఉత్సవమూర్తులకు పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు, ఆలయంలోని యజ్ఞమండపంలో స్వామి వారిని అవహనం చేసి శాంతియజ్ఞం ప్రారంభించారు.అనంతరం స్వామివారికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అలయకమిటీ చైర్మన్ బర్మ మల్లయ్య, ఉపాధ్యక్షుడు కోటగిరి శ్రీనివాస్,కోశాధికారి గుడ్ల శ్రీధర్,రైటర్ కత్రోజి సాయికృష్ణ ,కమిటీ సభ్యులు రాధరపు దేవదాస్,ఆరే వినయ్, తొపారపు ప్రభాకర్,రౌతు నర్సయ్య,సున్నం బుమన్న,దొనికెన గంగన్నదాసరి రాజు,రాసమల్ల లక్ష్మి రాజం,పాతర్ల రెడ్డి,సుంకిసాల ధర్మగౌడ్, మగ్గిడి గంగారాం,బుక్య దత్తద్రి, బండమీద బుచ్చన్న అలయ అర్చకులు మంత్ర రాజం శ్రీనివాస్ చార్యులు, మంత్రరాజం జానకిరామకృష్ణ చార్యులు, మంత్రరాజం అరవింద్ కృష్ణా చార్యులు, సాముజి నవిన్ చార్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.





# పరామర్శించిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్



**చురకలు విలేకరి,బీర్ పూర్ మార్చి 12 :** బీర్పూర్ మండల కేంద్రానికి చెందిన గొల్లపల్లి శ్రీనివాస్ గౌడ్ ఉదయం ఉపాధి నిమిత్తం తాటి చెట్టు ఎక్కి ప్రమాదవశాత్తు. చెట్టు పైనుండి కిందపడి గాయాలు కాగా శ్రీనివాస్ గౌడ్ ను జగిత్యాల జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో పరామర్శించి. ప్రమాద వివరాలు అడిగి తెలుసుకున్న జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్. గాయపడ్డ శ్రీనివాస్ గౌడ్ కు నాణ్యమైన వైద్య చికిత్స అందించాలని సంబంధిత వైద్యులకు సూచించారు.ఎక్సైజ్ అధికారులతో మాట్లాడి ఆర్థిక సాయం అందే విధంగా కృషి చేస్తానని అన్నారు ఎమ్మెల్యే.కండ్లపల్లి గ్రామానికి చెందిన ఎస్ చంద్రయ్య,బీర్ పూర్ మండల కేంద్రానికి చెందిన కట్లకుంట తిరుపతి అనారోగ్యంతో బాధపడుతూ ఉండగా వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.వెంట బీర్ పూర్ మండల నాయకులు నారపాక రమేష్,జక్కినపెల్లి శ్రీనివాసరావు,మాజి ఉప సర్పంచ్ హరీష్,మాజీ సర్పంచ్ రిక్కల ప్రభాకర్, గంగదరి సతీష్ ఉన్నారు.

# యజ్ఞ అర్చకులు నరసింహమూర్తిచార్యులకు సన్మాణం



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం మార్చి (12) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం లోని వేములకుర్తి గ్రామంలో బుధవారం యజ్ఞ అర్చకులు చక్రపాణి నరసింహ మూర్తి చార్యులు ఇటీవల కాలోజీ నారయణ రావు జయంతి సందర్భంగా ఉత్తమ పండితులు అవార్డు తిసు కోవటం పట్ల వేములకుర్తి దేవలయ కమిటి అధ్వర్యంలో శ్రీలక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆశీర్వాదమండపం లో శాలువా పులామాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈకార్యక్రమంలో అలయకమిటీ చైర్మన్ బర్మ మల్లయ్య, ఉపాధ్యక్షుడు కోటగిరి శ్రీనివాస్, కోశాధికారి గుడ్ల శ్రీధర్,రైటర్ కత్రోజి సాయికృష్ణ ,కమిటీ సభ్యులు రాధరపు దేవదాస్,ఆరే వినయ్,తొపారపు ప్రభాకర్,రౌతు నర్సయ్య,సున్నం బుమన్న,దొనికెన గంగన్నదాసరి రాజు,రాసమల్ల లక్ష్మి రాజం,పాతర్ల రెడ్డి,సుంకిసాల ధర్మగౌడ్,మగ్గిడి గంగారాం,బుక్య దత్తద్రి,బండమీద బుచ్చన్న ,లోక సురేష్ ,అలయ అర్చకులు మంత్రరాజం జనకీరామ కృష్ణా చార్యులు పాల్గొన్నారు.

# తిమ్మాపుర్‌లో ఉచిత కంటి వైద్య శిబిరం



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం మార్చి (12) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం లోని తిమ్మపుర్ గ్రామంలో బుధవారం కళ్యణ మండపంలో కోరుట్ల కు చెందిన ఎం ఎస్ ఆప్టికల్ వారి అద్వర్యం ఉచిత కంటి వైద్య శీభిరం నిర్వహించారు. ఈసందర్భంగా ఇబ్రహింపట్నం మండల మాజీ ఎంపీపీ నేరెళ్ళ దేవేంధర్ శిభిరం ప్రారంభించారు. గ్రామస్తులకు ఉచితం గా కంటి పరిక్షలు చేసి మందులను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో కారోబర్ జగన్,బోచ్చు రమేష్, సిలివేరి పెద్ద మల్లేశ్, ఎల్ల జితేంధర్ ,ఎనుగు ముత్యం రెడ్డి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేత



**చురకలు విలేకరి, కొడిమ్యాల, మార్చి 12 :** కొడిమ్యాల మండల కేంద్రానికి చెందిన చొక్కాల సాయి కుమార్ ముదిరాజ్ బైక్ ప్రమాదంలో గాయపడి కరీంనగర్ లోని ఒక ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స పొందుతూ ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని కొడిమ్యాలకు చెందిన బల్ల పోచమల్లు భోగ రాకేష్ టిఎల్ యువసేన సభ్యులు తుడి లచ్చన్న దృష్టికి తీసుకెళ్లారు. దీంతో స్పందించి టి యల్ యువసేన తరపున పదివేల ఆర్థిక సాయం చేసి మెరుగైన వైద్యం అందించాలని ఆస్పత్రి సిబ్బందితో ఫోన్లో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కూనవేని రాజశేఖర్, బైరి శ్రీధర్, బల్ల పోచమల్లు, కొడిమ్యాల ముదిరాజ్ సంఘం నాయకులు బల్ల లక్ష్మీనారాయణ, గుడిపల్లి లక్ష్మి నర్సయ్య, మారుపాక నాగరాజు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచుల ముందస్తు అరెస్ట్



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, మార్చి 12 :** గతంలో పనిచేసిన అభివృద్ధి పనుల పెండింగ్ బిల్లుల చెల్లిం పుల కోసం బుధవారం అసెంబ్లీ ముట్టడికి తాజామాజీసర్పంచు లు పిలుపునివ్వగా వెల్గటూర్ మండలానికి చెందిన తాజా మాజీ సర్పంచులను వెల్గటూర్ ఎస్ ఐ ఉమాసాగర్ ఆధ్వర్యం లో పోలీసులు ముందస్తు చర్య గా అదుపులోకి తీసుకొనిపోలీస్ స్టేషన్ కు తరలించారు. అదుపు లోకి తీసుకున్న మాజీ సర్పంచు ల్లో శాఖాపూర్ కు చెందిన బాల సాని రవి,రాజక్కపల్లెకు చెందిన బోడకుంటి రమేష్,స్థంబంపల్లి, జగదేవుపేట,గుల్లకోట మాజీ సర్పంచుల భర్తలు రామచంద్రం గౌడ్,రాజేశ్వర్ రెడ్డి, తిరుపతి గౌడ్ లు ఉన్నారు.గ్రామ అభి వృద్ధి కోసం పనులుచేసి పదవీ కాలం పూర్తయినా ప్రభుత్వం పెండింగ్ బిల్లులు చెల్లించక పోవడంతో ఇబ్బందులుపడుతూ బిల్లులు చెల్లించాలని ఉద్యమిస్తే అరెస్టులకు పాల్ప డడం విచారకరమని మాజీ సర్పంచులు ఆరోపించారు. ప్రభుత్వం వెంటనే పెండింగ్ బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు.

# ఉపాధ్యాయుడి కుటుంబానికి పిఆర్‌టియు టీఎస్ సంఘం చేయూత



**చురకలు ప్రతినిధి,కోరుట్ల మార్చ్,12 :** పి ఆర్ టి యు టీ ఎస్ సంఘ క్రియాశీల సభ్యులు అబ్దుల్ ముజీబ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలికలు) కోరుట్ల (స్కూల్ అసిస్టెంట్ సాంఘిక శాస్త్రం) గత నెల ఫిబ్రవరి 26వ రోజున అనారోగ్యంతో మరణించగా, పి ఆర్ టి యు టీ ఎస్ సంఘ బాధ్యతగా వారి కుటుంబానికి బుధవారం ఒక లక్ష రూపాయలు (1,00,000) చెక్కును అందచేసిన పి ఆర్ టి యు టీ ఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయినపల్లి ఆనందరావు, యాళ్ళ అమర్ నాథ్ రెడ్డి.ఈ కార్యక్రమంలో కోరుట్ల మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అబ్దుల్ వాజిద్ జక్కుల నవీన్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు సుధీర్ మహేష్ అడ్లగట్ట శ్రీనివాస్ ధరందీప్ సైఫుద్దీన్,యూసుఫ్ అలీ ఆంజనేయులు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక సేవ మనందరి కనీస బాధ్యత



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 12 :** సామాజిక సేవ మనందరి కనీస బాధ్యత అని యూనియన్ బ్యాంక్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రాంతీయ అధికారి అరుణ సవిత అన్నారు. బుధవారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జగిత్యాలలోని వివిధ మహిళా మరియు ఎస్సీ హాస్టళ్లకు 5 శుద్ధ జల తాగునీటి ఫిల్టర్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివాలని, ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని వాటిని అధిగమించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. సమాజంలోని పౌరులు వ్యక్తిగత అభివృద్ధే కాదు సామాజిక సేవలో మన వంతు కర్తవ్యం నిర్వహించినప్పుడే సమాజ అభివృద్ధి సాధ్యం అవుతుందని తద్వారా మన జీవితానికి ఒక సార్ధకత చేకూరుతుందన్నారు. అనంతరం యూనియన్ బ్యాంక్ ప్రతినిధులు మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం లక్ష్యంగా పెట్టుకుందని, బ్యాంక్ సామాజిక బాధ్యతలో భాగంగా భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలను చేపట్టడానికి ప్రణాళిక రూపొందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ అభివృద్ధి అధికారి రాజ్ కుమార్, ఎల్‌డీఎం రాం కుమార్, యూబీఐ వివిధ శాఖల మేనేజర్లు, ఎఫ్ఎల్సీ కౌన్సిలర్, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు కంఠకంగా మారిన అడవిపందులు

### -అడవి పంది గుంపును ఢీకొట్టి బైక్ పై నుండి పడి రైతు మృతి



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, మార్చి 12 :** గ్రామశివారుప్రాంత భూముల్లో వ్యవసాయం చేసుకొని జీవించే రైతులు రాత్రిపూట పంటలకు, కాలువలు, మోటారు పంపుల ద్వారా సాగు నీరందించేందుకు వెళ్లాలంటే అడవిపందుల బెడద తీవ్రంగా ఉండడంతో ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకొని వెళ్లే పరిస్థితి నెలకొంది. రాత్రిపూట గ్రామ శివా రుప్రాంతాల్లోని చెట్లపొదల్లోనుండి గుంపులు,గుంపులుగా అడవి పందులు ఆరుబయట తిరుగు తు సాగు రైతులకు కంఠకంగా మారాయి.జగిత్యాల జిల్లాలో వెల్గటూర్ ఉమ్మడి మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన సంగ శ్రీనివాస్ 46 సం,అనే రైతు మంగళవారం రాత్రి ఊరు చివర పంటపొలానికి కాలువ ద్వారా సాగునీరు అందించేందుకు ఎ, పి 15,బిజె 5301 హీరో ఎచ్ఎఫ్ బైక్ పై వెళ్లి వస్తుండగా ఒక్కసా రిగా అడవి పందులగుంపుఅడ్డు వచ్చి ఢీకొనడంతో బండి పైనుండి ఎగిరి పడి తలకు,ఇతరచోట్ల బలమైన గాయాలు తగిలి ముక్కు చెవుల నుండి తీవ్ర రక్తస్రావం కావడంతో అక్కడి కక్కడే మృతి చెందగా పోలీసు లకు పిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసినట్లు ఎస్ ఐఉమా సాగర్ తెలిపారు. మృతుడు గత 26సంవత్సరాలక్రితం ముత్తునూర్ నుండి కొండాపూర్ కుఇల్లరికం వెళ్లినట్లుతెలిసింది. రైతుమృతితో ఆయనకుటుంబం దుఃఖసాగరంలో మునిగింది.వెల్గటూర్ మండలంలోని గోదావరి తీర ప్రాంత గ్రామాలతో పాటు,గుట్టల ప్రాంత గ్రామాల్లో అడవిపందుల బెడద తీవ్రంగాఉంది. రాత్రిపూట గ్రామపరిసరాల్లోకి అడవిపందుల గుంపులు వస్తున్నాయి, గతం లో రాజారాంపల్లి గ్రామ శివారు లోనే రైతుపై అడవిపంది దాడి చేసి గాయ పరిచిన సంఘటన విధితమే, రాత్రిపూట గుంపులు గా తిరిగే అడవిపందులు పలు వ్యవసాయ పంటలు ధ్వంసం చేస్తున్న సంఘ టనలున్నాయి. గ్రామ పొలిమేర ల్లోని పంటపొ లాల వద్దకు వెళ్లాలంటే, రాత్రి పూట శివారు గ్రామాలకు రోడ్లపై వెళ్ళాలన్నా అడవి పందులతో ప్రమాదం పొంచి ఉండడంతో ప్రజలు జంకుతున్నారు.

# రుణ లక్ష్యాలను సాధించేందుకు బ్యాంకర్లు సహకరించాలి

### -జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్.లత




**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 12:** రుణ లక్ష్యాలను సాధించేందుకు బ్యాంకర్లు సహకరించాలని జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్.లత అన్నారు. జగిత్యాల జిల్లా కలెక్టరేట్ లో బుధవారం జిల్లా సమన్వయ కమిటీ డిసెంబర్ త్రైమాసిక సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ నిర్దేశించిన రుణ లక్ష్యాలను సాధించేందుకు బ్యాంకర్లు సహకరించాలని అలాగే ప్రభుత్వ పథకాల అమలులో అలసత్వం ప్రదర్శించరాదని ఆమె అన్నారు. గత త్రైమాసికంలో నిర్దేశించుకున్న లక్ష్యాల సాధనలో తీసుకున్న నిర్ణయాలకు అనుగుణంగా జరిగిన పురోగతిని సమీక్షించారు. జిల్లా బ్యాంకింగ్ రంగ ప్రగతిని సమీక్షించడంతో పాటు, ప్రాధాన్యత రంగాలకు రుణాల అందుబాటు, వార్షిక క్రెడిట్ ప్లాన్ అమలు, సంబంధిత అంశాలపై చర్చించారు. బ్యాంకులు ప్రతి త్రైమాసిక ప్రగతిని సమీక్షించి సమయానికి నివేదికలు అందజేయాలని, రైతులకు మరింత రుణ సహాయం అందించేందుకు బ్యాంకులు కృషి చేయాలన్నారు.మహిళలు, చిన్న పరిశ్రమలు, స్వయం సహాయక బృందాల కోసం మరింత రుణ మంజూరు చేయాలని, విద్యార్థులకు విద్యా రుణాల ప్రక్రియను వేగవంతం చేయాలని, ప్రభుత్వం, బ్యాంకులు కలిసి ఎన్పిఎలు తగ్గించేందుకు పునరుద్ధరణ చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశం ద్వారా జిల్లాలో ఆర్థిక రంగ పురోగతి, బ్యాంకుల పనితీరు, ప్రాధాన్యత రంగాల రుణ సహాయంపై స్పష్టత రాగా, రాష్ట్ర స్థాయి బ్యాంకింగ్ కమిటీ మార్గదర్శకాల మేరకు నిర్ణయాలు అమలు చేయాలని అధికారులను, బ్యాంకులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో లీడ్ బ్యాంక్ మేనేజర్ రామ్ కుమార్, నాబార్డ్ డిడిఎం దిలీప్ చంద్ర, ఆర్బీఐ ఎల్డీఓ పృథ్వీ, వివిధ శాఖల అధికారులు రాజ్ కుమార్, డాక్టర్ బి నరేష్, డాక్టర్ కిషోర్, బ్యాంకుల వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## 15న ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు

**చురకలు విలేకరి, జగిత్యాల, మార్చి 12 :** జిల్లాలోని నిరుద్యోగ యువతి, యువకులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలు కల్పించుటకు మార్చి 15న జిల్లా ఉపాధి కల్పన కార్యాలయంలో ఇంటర్వ్యూ లు నిర్వహించడం జరుగుతుందని ఉపాధి కల్పన అధికారిని సత్తమ్మ తెలిపారు. పద్మజ సుజుకి ప్రైవేట్ లిమిటెడ్ సంస్థలో గల సర్వీస్ సలహాదారుడు (2), సిల్స్ ఎక్స్యూటివ్ (విమెన్) (1), క్యాపియర్(1), టెక్నీషియన్స్ (1) ఖాళీల భర్తీ కోసం ఈ ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతుందన్నారు.వీటి కోసం కనీసం డిగ్రీ, ఐటిఐ ఉత్తీర్ణత కలిగి ఉండాలన్నారు. ఇంగ్లీష్ పరిజ్ఞానం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. ఎంపిక కాబడిన అభ్యర్థులు జగిత్యాలలో పని చేయవలసి ఉంటుందన్నారు. నెలకు రూ.12000-15000, -ఇ పి ఎఫ్, ఇఎస్ఐఐ లు కలిపి ఇవ్వబడునన్నారు.అర్హత, ఆసక్తి గల నిరుద్యోగ యువతి, యువకులు మార్చి 15న ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు జరిగే జాబ్ మేళాకు సంబందిత ధృవ పత్రాలతో హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని జిల్లా ఉపాధి కల్పన అధికారి సత్తమ్మ వెల్లడించారు.

## మాజీ సర్పంచుల ముందస్తు అరెస్టు



**చురకలు విలేకరి, మెట్‌పల్లి, మార్చి 12 :** మెట్ పల్లి మండలంలోని ఆయా గ్రామాల తాజా మాజీ సర్పంచ్ లను బుధవారం పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు.అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో తాజా మాజీ సర్పంచులకు రావలసిన పెండింగ్ బిల్లులు నేటికీ రాకపోవడంతో పెండింగ్ బిల్లుల విడుదల కోసం అసెంబ్లీ ముట్టడిస్తారనే ఉద్దేశంతో ముందస్తు అరెస్ట్ చేసినట్లు వారు తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం పెండింగ్ బిల్లులు విడుదల చేసి వారిని ఆదుకోవాలని కోరారు.

## ధర్మపురికి పోటెత్తిన భక్తులు

### -వైభవంగా కొనసాగుతున్న స్వామివారి బ్రహ్మోత్సవాలు





**చురకలు విలేకరి, ధర్మపురి, మార్చి 12 :** ప్రాచీన పుణ్యక్షేత్రమైన ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో జరుగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాలలో బుధవారం క్షేత్రానికి భక్తులు పోటెత్తారు. సుదూర ప్రాంతాల నుంచి వేలాదిగా భక్తులు తరలివచ్చి పవిత్ర గోదావరి నదిలో పుణ్యస్నానాలు ఆచరించి ప్రధాన ఆలయంతో పాటు అన్ని అనుబంధాలయాలు దర్శించుకొని స్వామివారికి పెట్టె నామాలు కోర మీసాలు మొక్కులు సమర్పించారు. మొక్కలకు ఇబ్బందులు లేకుండా ఆలయం సంకటల శ్రీనివాస్ ధర్మపురి సర్కిల్ ఇన్స్పెక్టర్ రామ్ నర్సింహారెడ్డి పర్యవేక్షించారు. భక్తులు గంటల తరబడి క్యూ లైన్లలో నిల్చొని స్వామి వారిని దర్శించుకున్నారు. మంగళవారం జరిగిన స్వామివారి కల్యాణంలో ఏర్పాట్లు బాగున్నాయని కనివిని ఎరుగని రీతిలో ఆలయ అధికారులు మరియు ప్రభుత్వం ఏర్పాట్లు చేశారని భక్తులు ఆనందం వ్యక్తం చేశారు. స్వామివారిని కనులారా వీక్షించే భాగ్యం కలిగిందని, ఇన్ని సంవత్సరాల్లో ఇంత ఆనందంగా కనులారా స్వామి వారిని వీక్షించలేదని భక్తులు ఆనందం వ్యక్తం చేశారు. సాయంత్రం వేళలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఉగ్రనరసింహ స్వామి వారి ఊరేగింపు సేవలు పట్టణ పూర్వవీధుల గుండా నిర్వహించారు. దారి పొడవునా భక్తులు ,గ్రామస్తులు, స్వామివారి మంగళహారతులు ఇచ్చి స్వాగతం పలికారు.

# చిరు వ్యాపారులపై తై బజార్ భారం ఎత్తివేయాలి

**చురకలు విలేకరి, రాయికల్, మార్చి 12 :** రెక్కాడితే కానీ డొక్కాడని చిరు వ్యాపారులు,రోడ్డు పక్క చిన్న చిన్న వ్యాపారులు చేసుకునే వీధి వ్యాపారుల పై తై బజార్ భారం ఎత్తివేయాలని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్ అన్నారు. బుధవారం రాయికల్ పట్టణంలోని మున్సిపల్ కమిషనర్ మనోహర్ కు తై బజార్?ను రద్దు చేయాలని వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముక్కు పిండి తై బజార్ వసూలు చేయడం దారుణమని ఆయన ఆవేదన వ్యక్తం



చేశారు.గతంలో తయబజార్ రద్దు చేయాలని తెలిపి నప్పటికీ తై బజార్‌కు పచ్చజెండా ఊపడమేంటని ప్రశ్నించారు.రోడ్ల వెంబాడ చిన్నచిన్న వ్యాపారం,కూరగా యలు, పండ్లు వివిధ రకాల వస్తువుల ను పెట్టుకొని ప్రొద్దున నుండి సాయం త్రం వరకు ఎండనక వాననక దానిపై ఆధారపడి రైతులు జీవనం సాగిస్తున్నా రన్నారు. జగిత్యాల లో తైబజార్ గతంలో ఎమ్మెల్యేగా జీవన్ రెడ్డి చొరవతో తై బజార్ రద్దు చేశారని కమిషనర్ కు వివరించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎద్దండి భూమారెడ్డి,నియోజకవర్గ యూత్ కోఆర్డినేటర్ కొయ్యడి మహిపాల్, హనుమాన్ ఆలయ కమిటీ చైర్మన్ దాసరి గంగాధర్, బత్తిని భూమయ్య , షాకీర్, కడకుంట్ల నరేష్, బత్తిని నాగరాజ్, రాకేష్ నాయక్, బొమ్మ కంటే నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాలలో వెలుగులోకి వచ్చిన మరో క్రిప్టో మోసం

**-మోసం చేసిన వ్యక్తి ఇంటి ముందు బాధితుల నిరసన**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 12:** జగిత్యాల జిల్లాలో మరో క్రిప్టో మోసం వెలుగులోకి వచ్చింది. మెటా ఫండ్ ఆన్ లైన్ యాప్ లో భారీగా డబ్బులు పెట్టించి మోసానికి పాల్పడ్డాడని ఓ వ్యక్తి ఇంటి వద్ద బాధితులు బుధవారం ఆందోళన చేపట్టారు. జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలానికి చెందిన బాధితులు జగిత్యాలలోని సదరు వ్యక్తి ఇంటికి వెళ్లి తమ డబ్బులు తమకు ఇవ్వాలని నిరసనకు దిగారు. అయితే ఆ వ్యక్తి



ఇంట్లో లేకపోవడంతో వారి కుటుంబ సభ్యులు డయల్ 100 ద్వారా పోలీసులకు సమాచారం అందించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు ఏదైనా సమస్య ఉంటే ఫిర్యాదు చేస్తే చర్యలు చేపడతామని బాధితులకు చెప్పి పంపించారు. లాభాలు వస్తాయంటే నమ్మి తాను ఏడు లక్షలు పెట్టడంతో పాటు తెలిసిన వారితో 70 లక్షల వరకు ఇన్వెస్ట్ చేయించినట్లు బాధితురాలు మీడియాకు తెలిపింది. అయితే విషయం తెలుసుకున్న సదరు వ్యక్తి బాధితులను పట్టణంలోని ఓ హోటల్ కు పిలిపించి బేరసారాలకు దిగాడు. తనపై ఎలాంటి ఫిర్యాదు చేయవద్దని త్వరలోనే డబ్బులు చెల్లిస్తానని గడువు పెట్టడంతో బాధితులు అక్కడి నుండి వెళ్లిపోయారు. జిల్లా వ్యాప్తంగా 1200 మంది వరకు ఈ వ్యక్తిని నమ్మి మోసపోయినటుగా బాధితులు తెలిపారు.

## దేవస్థాన ధర్మకర్తల కమిటీ నియామకం



**రామ కిష్టయ్య సంగన భట్ల**

ధర్మపురి క్షేత్రంలోని శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానంలో రాష్ట్ర ప్రభుత్వం ధర్మ కర్తల మండలిని నియమించింది. ధర్మపురి శాసనసభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చొరవ ఫలితంగా రాష్ట్ర దేవాదాయ శాఖ ద్వారా 14 మందితో కూడిన ఉత్సవ కమిటీ నియామకం జరిగింది. రాష్ట్ర దేవదాయ శాఖ ఉత్తర్వుల సంఖ్య జీ ఓ నెం.76 తేదీ 11.03.2025 మరియు దేవాదాయ కమిషనర్ ఉత్తర్వులు సంఖ్య ఎఫ్ 5/ 694/ 2024 తేదీ 12.3.2025 ద్వారా నియమిత కమిటీలో సీనియర్ నాయకులు జిల్లా ఆర్యవైశ్య నేత జక్కు రవీందర్, ఎదులాపురంమహేందర్, బా దినేని సత్యనారాయణ, బొల్లారపు పోచయ్య, గుడ్ల రవీందర్, మందుల మల్లేష్, రాపర్తి సాయి కిరణ్, స్తంభంకాడి గణేష్, సంబెట తిరుపతి,దాసు మల్లేష్, వొజ్జల సౌజన్య,కొమురెల్లి పవన్ కుమార్, నేదునూరి శ్రీధర్ లతో కూడిన 13 మందితో పాటు ఉప ప్రధాన అర్చకులు నేరెల్ల శ్రీనివాసా చార్య సభ్యులు ఉన్నారు. ఒక సంవత్సరం కోసం నియమించబడిన ఈ కమిటీ సమావేశమై ఆనవాయితీ ప్రకారం లాంచన ప్రాయంగా తమ నాయకుడిని ఎన్నుకోవాల్సి ఉంది. ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్ సూచనల మేరకు సీనియర్ నేత సీనియర్ నాయకుడు ఆర్యవైశ్య నేత జక్కు రవీందర్ ను మార్చి 13న ఉదయం 10.15 గంటలకు ప్రమాణ స్వీకారం చేయించిన అనంతరం సమావేశం ద్వారా ట్రస్టు బోర్డు సభ్యుల ద్వారా కమిటీ చైర్మన్ గా సభ్యులు ఎన్నుకోనున్నారు.

## అధికారులు ఉండరు... సేవలు అందవు..




**సెలవు పెట్టిన తహసిల్దార్... డిప్యూటీ తహసిల్దార్, సీనియర్ అసిస్టెంట్, కంప్యూటర్ ఆపరేటర్లు లేరు. ఇది గొల్లపల్లి తహసీల్దార్ కార్యాలయం దుస్థితి**

**చురకలు విలేకరి, గొల్లపల్లి, మార్చి 12 :** నిత్యం విద్యార్థులు రైతులకు సేవలు అందించాలి. అధికారి పోతే మరో అధికారిని డిప్యూటేషన్ ఇవ్వాలి. గత 15 రోజులుగా తహసీల్దార్ కార్యాలయంలో సేవలు లేక రైతులతో పాటు విద్యార్థులు ఇబ్బందులకు గురికావాల్సి వస్తుంది. గొల్లపల్లి తహసీల్దార్ కార్యాలయంలో గత మూడు నెలలుగా డిప్యూటీ తహసీల్దార్ లేరు. అలాగే సీనియర్ అసిస్టెంట్ తో పాటు కంప్యూటర్ ఆపరేటర్ పోస్టులు కూడా ఖాళీగా ఉన్నాయి. దీంతో ఉన్న ఉద్యోగస్తులకు అధిక భారం పడుతుంది. ముఖ్యంగా తహసిల్దార్ లేకపోతే ఆఫీసు ఉండదన్నట్లే. తహసీల్దార్ లేకపోతే డిప్యూటీ తహసీల్దార్ కు అదనపు బాధ్యతలు అప్పగించాలి. గొల్లపల్లిలో తహసీల్దార్ సెలవులో ఉండగా డిప్యూటీ తహసీల్దార్ లేకపోవడంతో ఆఫీసులో సేవలు బంద్ అయ్యాయి. జిల్లాస్థాయి అధికారులు గొల్లపల్లి తహసీల్దార్ కార్యాలయం పై దృష్టి పెట్టాల్సింది అవసరం ఎంతైనా ఉందని మండల ప్రజలు కోరుతున్నారు.

## ధర్మపురి ఆలయ ధర్మకర్తల నియామకం

**చురకలు విలేకరి, ధర్మపురి, మార్చి 12 :** ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయ ధర్మకర్తల మండలిని నియమిస్తూ ప్రభుత్వం నుండి ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ సభ్యులుగా ఎదులపురం మహేందర్, బాదినేని వెంకటేష్, బొల్లారపు పోచన్న, గుడ్ల రవీందర్, జక్కు రవీందర్, కొమురెల్లి పవన్ కుమార్, మందుల్ల మల్లేష్, నేదునూరి శ్రీధర్, రాపర్తి సాయికిరణ్, సంబేట తిరుపతి, స్థంబంకాడి గణేష్ కుమార్, వొజ్జల సౌజన్య, అవ్వ సుధాకర్ లు కమిటీ సభ్యులుగా నియమితులయ్యారు.తమను ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవాలయ ధర్మకర్తలుగా నియమించినందుకు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు కమిటీ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు.

## మార్కెట్ యార్డుకు వరుస సెలవులు

**చురకలు విలేకరి, మెట్ పల్లి, మార్చి 12 :** మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ యార్డుకు హోళీ పండుగ సందర్భంగా నేటి నుంచి 15 తేదీ వరకు వరుస సెలవులు ప్రకటించారు. ఈ మేరకు మార్కెట్ కార్యదర్శి ఇంద్రసేనా రెడ్డి మాట్లాడుతూ వ్యాపారస్తుల విజ్ఞప్తి మేరకు 12 నుంచి15 వరకు సెలవులు ప్రకటించగా 16వ తేది రోజు ఆదివారం రావడంతో తిరిగి సోమవారం మార్కెట్ యార్డ్ ప్రారంభమవుతుందని, పసుపు కొనుగోళ్లు యధావిధిగా జరుగుతాయని రైతులు విషయాన్ని గ్రమనించి కమిటికి సహకరించాలని కోరారు.

## శివభక్త మార్కండేయ ఆలయ నూతన కమిటీ ఎన్నిక



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, మార్చి 12 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ ఉమ్మడి మండలం కొత్తపేటలో శ్రీ శివభక్త మార్కండేయ ఆలయ నూతన కమిటీని బుధవారం భక్తజనం ఆలయంవద్ద సమావేశమయ్యి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆల య కమిటీ చైర్మన్ గా గాజుల జ నార్దన్, వైస్ చైర్మన్ లు గాబూట్ల రాజేందర్,దాసరి తిరుమల్, ప్రధాన కార్యదర్శిగా గుండేటి మదు,కోశాధికారిగా దాసరి సంతోష్, కార్యదర్శిగా నడిమెట్ల సత్తయ్య, ప్రచారకార్యదర్శిగా గుండేటి విజయ్,ముఖ్య సలహా దారులుగాదాసరిభూమయ్య, గాజుల శివలింగం, సామల రంగ య్య,బొప్పు మహేందర్ లను ఎన్నుకున్నారు. అనంతరం ఎన్నికైన వారిని కండువాలతో సన్మానించారు. గ్రామ మార్కండే య భక్తులు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షలకు 97.8 శాతం విద్యార్థులు హాజరు

**-ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన**

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (పెద్దపల్లి), మార్చి 12 :** పెద్దపల్లి జిల్లాలో బుధవారం జరిగిన ఇంటర్ రెండవ సంవత్సరం సంవత్సరం పరీక్షకు 97.8 శాతం విద్యార్థులు హాజరు కావడం జరిగిందని ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఇంటర్ మొదటి సంవత్సరం మ్యాథ్స్ 2/ బాటనీ 2/ పోలిటికల్ సైన్స్ 2 పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని, ఈ పరీక్షకు



(5107) మంది హాజరు కావాల్సి ఉండగా, (4995)మంది హాజరు కాగా,(112) మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని, ఈ రోజు 97.8 శాతం హాజరు నమోదు కావడం జరిగిందని, ఈ రోజు పరీక్ష ప్రశాంతంగా జరిగిందని ఇంటర్మీడియేట్ జిల్లా అధికారి కల్పన ఆ ప్రకటనలో తెలిపారు.

# లేడీ అఘోరీకి బ్రేకులు వేసిన సిరిసిల్ల జిల్లా పోలీసులు








**-వేములవాడ రాజన్న దర్శనంకు వస్తున్నట్లు ముందస్తు సమాచారం మేరకు గట్టి బందోబస్తు**

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట మార్చి 12 :** తెలుగు రాష్ట్రాల్లో గత కొంతకాలంగా హల్చల్ చేస్తున్న అఘోరీ రాజన్న సిరిసిల్ల జిల్లా సరిహద్దు అయిన తంగళ్లపల్లి మండలం జిల్లెల్ల గ్రామం వద్ద సిరిసిల్ల జిల్లా పోలీసులు ఆపేశారు అఘోరీ వేములవాడకు శ్రీ రాజా రాజేశ్వర స్వామి ఆలయానికి వస్తున్నట్లు సమాచారం అందడంతో అప్రమత్తమైన రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీసులు సిద్దిపేట నుండి సిరిసిల్ల వచ్చే రహదారి మధ్యలో జిల్లా సరిహద్దు ప్రాంతమైన తంగళ్లపల్లి మండలం జిల్లెల్ల గ్రామ శివారులో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. అఘోరీ సిద్దిపేట- సిరిసిల్ల మార్గంలోని జిల్లెల్ల వద్దకు చేరుకోగానే పోలీసులు అడ్డుకున్నారు. సుమారు 50 మంది పోలీసులు సరిహద్దు జిల్లెల్ల వద్ద భద్రతను కట్టుదిట్టం చేశారు. దీంతో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. పోలీసులు అడ్డుకోవడం పట్ల అఘోరీ ఆగ్రహం వ్యక్తం చేశారు.సీఎం రేవంత్ రెడ్డి నన్ను అడ్డుకోమ్మని మీకు చెప్పారా అని పోలీసులతోని వాగ్వివాదానికి దిగారు.

# మహిళలు ఆర్ధికంగా నిలదొక్కుకోవాలి

**-డీ అర్ డీ పీ డీ కాళిందిని**




**చురకలు ప్రతిని ధి కమాన్ పూర్ (మంథని) మార్చి 12 :** నేటి కాలంలో మహిళలు ఆర్ధికంగా నిలదొక్కుకోవాలని డీ అర్ డీ ఏ పి డి కాళిందినీ అన్నారు. మంథని లో బుధవారం వెలుగు రేఖా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ సంధర్బంగా ఆమె మాట్లాడుతూ మహిళలకు ప్రత్యేక రోజూ ఉండటం అదీ ఇలా అందరితో కలసి జరుపుకోవడం అనందకరం అన్నారు. ప్రభుత్వం మహిళల అభ్యున్నతికి అనేక పథకాలు అమలు చేస్తోందన్నారు. వారిని సద్వినియోగ పరుచుకొని కుటుంబానికి ఆర్థిక తోడ్పాటు అందేలా చేసుకోవాలనీ సూచించారు. అనంతరం సంస్థ ఆధ్వర్యంలో డప్పు నేర్చుకున్న మహిళలు చేపట్టిన డప్పు ప్రదర్శనను తిలకించారు. మహిళలు పురుషులకు దీటుగా ఇలాంటి పనులు చేయండం ఎంతో అభినందనీయం అన్నారు. పలు రంగాలకు చెందిన మహిళలలను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాబార్డ్ డీ డీ ఏం జయప్రకాష్, వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ అంజనీ, ఏపీఏం పద్మ , సంస్థ సీఈఓ రజిత, న్యాయవాదులు షబానా , శ్రీలక్మి, ఉపాధ్యాయురాలు బొజ్జ స్వాతి, ఏ ఎన్ ఏం కవిత, మహిళా కానిస్టేబుళ్లు స్రవంతి, సంధ్య పాల్గోన్నారు.

# నేటి నుండి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు

**-ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 12 :** పెద్దపల్లి జిల్లా ఉమ్మడి కమాన్ పూర్ ప్రస్తుత రామగిరి మండలంలోని సుందిల్ల, శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు గురువారం నుండి ప్రారంభం కానున్నాయని ఆలయ ఈవో రాజ్కుమార్ తెలిపారు.

**శ్రీలక్ష్మీనృసింహస్వామి వారి దేవస్థానములో...**

కళ్యాణోత్సవ బ్రహ్మోత్సవాహ్వానం ఉత్సవ కార్యక్రమములు పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. 13 గురువారం: ఉదయం 5-00 గంటలకు -శ్రీ స్వామివారి మూలవిరాట్టుకు పంచో పనిషత్ సహిత అభిషేకము పతి పూ పుణ్యాహవాచనం, సంగ్రహా స్థాపన మంటపారాధన, ప్రధానికకళ స్థాపన, ధ్వజారోపాయము. ఉ? 9-30 ని?లకు ఎదురుగోళ్ళ ఉత్సవం తదుపరి ఉ 11-30 ని?లు స్వామివారి కళ్యాణ మహోత్సవం, అగ్నిప్రతిస్థాపన, స్థాపిత దేవతాపాదనములు, తీర్థప్రసాదము. వితరణ నిర్వహించబడును.అలాగే 14ь శుక్రవారం: ఉదయం 7-00 గంటల నుండి నిత్యపూజా లు, 'ఉ? 8-00 గం?లకు పూర్ణాహంతి, బివి ప్రధానం తదుపరి వసంతోత్సవము, గోదావరి నదిలో తెప్పోత్సవము నిర్వహించబడును.అలాగే కళ్యాణోత్సవములో పాల్గొను దంపతులు మంగళహారతి ప్లేటు, చెంబు, పండ్లు, పసుపు, కుంకుమ, కొబ్బరికాయలు, 2 జాకెట్ పీసులు, ఆలయ 2 కుడుకలు, తీసుకొని రావాలని కోరారు. మరియు కళ్యాణము చెయుంచు భక్తులు 1116-00 చెల్లించి రసీదు పొందాలని స్పష్టం చేశారు.ఇప్పటికే ఏర్పాట్లు పూర్తయినట్లు ఆలయ ఈవో రాజకుమార్ అన్నారు.



## రామగుండం సీ.పీనీ కలిసిన అర్.1 ఏరియా జీఎం



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 12 :** సింగరేణి సంస్థ ఆర్ జి.1 ఏరియా జిఎం లలిత్ కుమార్ ఇటీవల బాధ్యతలు స్వీకరించిన రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ను బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీ వలె నూతనంగా రామగుండం పోలీస్ కమిషనర్ గా భాధ్యతలు చేపట్టిన అంబర్ కిషోర్ ఝ ఐపీఎస్ (సి.పి) ని మంగళవారం నాడు మర్యాద పూర్వకంగా కలవటం జరిగింది.వారికి స్వాగతం తెలుపుతూ వారినీ శాలువాతో సత్కరించి పుల బోకే అందించటం జరిగింది.జీఎం తో పాటు ఏరియా సెక్యూరిటి ఆఫీసర్ వీరా రెడ్డి ఉన్నారు.

## ఎం.పీ.సెక్రెటరీ నరహరిని కలిసిన అంబేద్కర్ సంఘ నాయకులు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 12 :** మధ్యప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రిన్సిపాల్ సెక్రటరీ పరికిపండ్ల,నరహరి ఐఏఎస్ ని పెద్దపల్లి జిల్లా గోదావరిఖని ప్రాంతానికి చెందిన పలువురు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. పెద్దపల్లి జిల్లా వసంత నగర్ కు చెందిన పరికిపండ్ల నరహరి నీ మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్ లో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఆయనకు బోకే,అందించి, శాలువాతో సన్మానించడం జరిగింది . పరికిపండ్ల, నరహరి ను కలిసిన వారిలో సీనియర్ జర్నలిస్టు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ, బొంకూరి మధు , రాష్ట్ర ఉపాధ్యక్షులు మైస,రాజేష్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి వంతడుపుల బాపు, వంతలపుల బాపు తనయుడు వంతడుపుల, అఖిల్ తదితరులు ఉన్నారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామికి పట్టు వస్త్రాలు బహూకరణ



**చురకలు ప్రతినిధి నర్సింహులపేట, మార్చి 12 :** మండల కేంద్రంలోని ఇంద్రకీలాద్రిపై వెలసిన శ్రీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కాగా మొదటిరోజు తొలక్కం అనంతరం శాశ్వత పట్టు వస్త్రాల దాత ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ జడ్పీ చైర్ పర్సన్ మెరుగు సత్యనారాయణ గౌడ్ విమల దంపతులు వారి కుటుంబ సభ్యులు స్వామివారి బ్రహ్మోత్సవాలకు వేదమంత్రాలనడుమ పట్టు వస్త్రాలు సమర్పించారు. ప్రతి సంవత్సరం బ్రహ్మోత్సవాలకు పట్టు వస్త్రాలు ఆచారంగా సమర్పిస్తున్నారు. ఈ కార్యక్రమంలో స్వామివారి ప్రధాన అర్చకులు శ్రీ నందన కుమార చార్యులు, రామాచార్యులు, జూనియర్ అసిస్టెంట్ మార్క శేఖర్ గౌడ్, గౌని యాదగిరి,తదితరులు పాల్గొన్నారు.

# 50 లక్షలతో శ్రీ వేణుగోపాలస్వామి గుడి నిర్మాణం చేపడుతాం

**-స్థల విక్రయదారులకు సన్మానం చేసి కృతజ్ఞతలు తెలిపిన చిట్టి సభ్యులు**

**-మాజీ ఆలయ కమిటీ చైర్మన్ చిట్టి సభ్యుడు నంది కిషన్**

**-గుడి నిర్మాణానికి బిర్లా రంగలు నంది కిషన్ కు సహాకరించాలి**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట మార్చి 12 :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని శ్రీ రుక్మిణి సత్యాభామ సమేత వేణుగోపాల స్వామి ఆలయ పునర్నిర్మానాన్ని చేపడుతామని చిట్టి సభ్యులు మాజీ ఆలయ కమీటీ చైర్మన్ నంది కిషన్ అన్నారు. ఈ సందర్భంగా స్థల దాతలకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాగుల వెంకటరెడ్డి సుగుణ, తమ్మనపల్లి సుధాకర్ రాజేశ్వరి, చందనం చిన్న భాస్కర్ లక్ష్మి ల వద్ద ఆలయ నిర్మాణం కోసం అడగగానే వారు నివసిస్తున్న ఇండ్లను ఆలయ నిర్మాం కోపం విక్రయించండం అభినందనీయమని గుర్తు చేశారు. ఆలయం తరఫున స్థల విక్రయదారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.వారికి ప్రభుత్వం నుంచి ఇండ్లను మంజూరు చేయించేందుకు కృషి చేస్తామని అన్నారు. త్వరలో 50 లక్షల రూపాయలతో నిర్మాణాన్ని ప్రారంభిస్తామన్నారు. అదేవిధంగా ఆలయ చిట్టి సభ్యుల కృషి మరువలేనిది అని వారికి పేరుపేరున కృతజ్ఞతలు తెలిపారు. ఆలయానికి వెళ్లే 9 ఫీట్ల రోడ్డును 30 ఫీట్లు సీసీ రోడ్డుకు సహకరించిన బిజెపి నాయకులు చందుపట్ల లక్ష్మారెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. గుడి పైన రాజకీయాలు చేయొద్దని, గుడి నిర్మాణాన్ని అడ్డుకోవద్దని విజ్ఞప్తి చేశారు. బిజెపి నాయకులు సందుపట్ల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ చిట్టి సభ్యులకు అయనా కృతజ్ఞతలు తెలిపారు, నంది కిషన్ 5 లక్షల రూపాయలతో గుడిలో చిట్టి స్టార్ట్ చేసి నేడు 23 లక్షల వరకు గుడికి జమచేసి గుడి నిర్మాణం కోసం ఆరు గుంటల స్థలం కొనుగోలు చేశాడని నంది కిషన్ గుడి నిర్మాణం చేస్తానని ముందుకు వస్తే ఎల్లారెడ్డిపేటకు చెందిన బిర్లా రంగాలు వ్యక్తిగత కక్షలతో ముందుకు సాగనివ్వకుండ చేస్తున్నారని ఆయన ఆరోపించారు.రానున్న రోజులలో గ్రామంలో ప్రజలు మిమ్ములను వ్యతిరేకించ కంటే ముందే ఇప్పటికైనా నందికిషన్ కు సహాకరించాలని బిర్లా,,, రంగలను,,, ఆయన హెచ్చరించారు.కులాల మధ్య చిచ్చు పెట్టి వల్లకాడు చేయొద్దని తాము మనవి చేస్తున్నామన్నారు, అందరి సహకారంతో గుడి నిర్మాణానికి ముందుకు వెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో ముత్యాల ప్రభాకర్ రెడ్డి , చందుపట్ల లక్ష్మారెడ్డి, బొమ్మ కంటి రవీందర్, నేవూరి రవీందర్ రెడ్డి , సనుగుల ఈశ్వర్ , మీసం రాజం, ప్రభాకర్ రెడ్డి, మేగి నరసయ్య, నర్సింలు సింగిల్ విండో అధ్యక్షుడు గుండారపు కృష్ణారెడ్డి , పారిపెల్లి రామ్ రెడ్డి , బాధ రమేష్, వద్నాల భాస్కర్, సాన రాజు, యమగొండ కిష్టారెడ్డి, సంతోష్, ఆలయ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న మానేర్ ప్రీప్రైమరీ అకాడమిక్ ఎక్స్‌పో-2025




**చురకలు ప్రతినిధి కరీంనగర్ మార్చ్ 12:** కరీంనగర్ మంకమ్మతోటలోని సాయి మానేరు పాఠశాలలో బుధవారం ప్రీప్రైమరీ అకాడమిక్ ఎక్స్‌పో 2025 పేరిట నిర్వహించిన కార్యక్రమం ఆహుతులను ఎంతగానో ఆకట్టుకుంది. ఈ సందర్భంగా పాఠశాలలో నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ చిన్నారులు తమ మేధస్సుకు పదను పెట్టి అద్భుతమైన ప్రదర్శనలను చేశారు. రైతుల వేశాధారణలో పలువురు చిన్నారులు హాజరుకాగా ఇస్రో పంపించే స్పేష్ రాకెట్, సేవ్ వాటర్, సేవ్ ట్రీస్, అన్ని రకాల ఫ్రూట్స్, ఆర్మీ సైనికులు, స్పైడర్ మ్యాన్, రాణిరుద్రమాదేవి, జంక్‌పుట్‌కు బైబై లాంటి తదితర ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అంతకుముందు ఈ వేడుకలను మానేరు విద్యాసంస్థల డైరెక్టర్ కడారి సునీతా రెడ్డి ప్రారంభించి మాట్లాడారు. చిన్నారి విద్యార్థులు అద్భుతంగా ప్రదర్శనలు చేశారన్నారు. తల్లిదండ్రులు సైతం రోజుల తరబడి తమ పిల్లల ప్రదర్శనకు తోడుగా నిలువడం అభినందనీయమన్నారు. విద్యార్థులకు విద్యార్థి దశలోనే అన్ని రంగాలపై, అన్ని విషయాలపై అవగాహన కల్పించేందుకే అకాడమిక్ ఎక్స్‌పో 2025 కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మానేరు విద్యాసంస్థల అధినేత కడారి సునీతా రెడ్డి, ప్రిన్సిపల్ జి సరితా రెడ్డితో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి శ్రీధర్ బాబుపై ఆరోపణలు చేస్తే సహించేది లేదు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 12 :** రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుదెల శ్రీధర్ బాబు పై ఆరోపణలు చేస్తే సహించేది లేదని రామగిరి కాంగ్రెస్ నాయకులు హెచ్చరించారు. బుధవారం రామగిరి మండలం లోని సెంటినరీ కాలనీ శ్రీపాద భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ అలనాడు బి ఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అక్రమ ఇసుక రవాణా వల్ల ఎంతో ప్రాణాల నష్టం జరిగిందని కాంగ్రెస్ నాయకుల అన్నారు. మిగులు బడ్జెట్ లో ఉన్న తెలంగాణను అప్పుల కుప్పగా మార్చిన ఘనత కెసిఆర్ దేనని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఆదాయం వచ్చే లిక్కర్ రెండు సంవత్సరాల పాలసీ ఉండగా 6 నెల ముందే టెండర్లు పిలిచి వాటికి వచ్చిన ఆదాయాన్ని మింగిన ఘనత కేసిఆర్ కే దక్కుతుందని అన్నారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చడం కోసం ఆదాయ వనరులు గత ప్రభుత్వం చేసిన అప్పులు తీర్చుకుంటూ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడం జరుగుతుందని అన్నారు. అలాగే నష్టం వాటిల్లి నా కుటుంబాలకు శ్రీధర్ బాబు న్యాయం చేస్తారని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో యువజనకాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు బర్ల శ్రీనివాస్, మాజీ ఎంపీపీ ఆ రెల్లి కొమురయ్య తులసిరామ్ గౌడ్ ,రామ్మూర్తి, గంట వెంకటరమణారెడ్డి తీగల సమ్మయ్య, మోత్కూరి అవినాష్, బండారి సదానందం, ఉ ట్ల గోపాల్ రెడ్డి ,బంకు మల్లేష్, పొన్నం సత్యనారాయణ ,తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యాలయం కోసం సంబు బీరయ్య ఇళ్లు పరిశీలన



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మార్చి 12 :** ప్రభుత్వం ఎల్లారెడ్డిపేట మండలంలో నూతన గ్రామ పంచాయితీ గా ప్రకటించిన బాకూరు పల్లె గ్రామ పంచాయతీ కార్యాలయం కోసం సంబు బీరయ్య ఇంటిని బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు దోమ్మాటి నర్సయ్య నాయకులు గ్రామస్థులతో కలిసి బుధవారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గౌస్ బాయి, కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారి బాల్రెడ్డి, మెండె శ్రీనివాస్ యాదవ్, గంట బుచ్చా గౌడ్, మాజీ సర్పంచ్ రవి గుప్తా, పబ్బతి చంద్రారెడ్డి, దేవేందర్, దండు శ్రీనివాస్, మంతిని సతీష్, రాజు, మాచర్ల మహేందర్, ఠాకూర్ సుధాకర్, శాదవేణి మురళి, బొడ్డు భాగ్యరాజ్, నరేష్, గొట్టుముక్కుల మహేష్, లింగయ్య, తదితరులు పరిశీలించారు.

## జర్నలిస్టులకు సన్మానం



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట మార్చి 12 :** ఎల్లారెడ్డిపేట మండల ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ని బుధవారం శ్రీ వేణుగోపాల స్వామి ఆలయ చిట్టి సభ్యులు నంది కిషన్, బొమ్మ కంటి రవి గుప్తా, ముత్యాల ప్రభాకర్ రెడ్డి, చందుపట్ల లక్ష్మారెడ్డి లు కలిసి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గౌరీ శంకర్, ప్రధాన కార్యదర్శి శ్యామంతుల అనిల్, బురుక బాబ్జీ, మేగి నర్సయ్య, కట్టెల బాబు, చంద్రమోహన్ రెడ్డి, శ్రీ రామోజీ శేఖర్, రవికాంత్ గౌడ్, కందుకూరి రవి, శ్రీరామోజి ప్రవీణ్ లను శాలువలు కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం అద్యక్షులు సింగిల్ విండో అద్యక్షులు గుండారపు కృష్ణా రెడ్డి, మీసం రాజం, రెడ్డి సంక్షేమ సంఘం మండల అద్యక్షులు గుండాడి వెంకట్ రెడ్డి, శ్రీ లక్ష్మి కేశవ పెరుమండ్ల ఆలయ కమీటీ అద్యక్షులు పారిపెల్లి రాంరెడ్డి, మేగి నర్సయ్య, చిట్టి సభ్యులు, గ్రామస్తులు , భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్ 2లో 143 ర్యాంక్ సాధించిన మహేష్ గౌడ్

**-ఎప్పటికైనా సివిల్స్ సాధించడమే లక్ష్యం**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 12:** ముత్తారం మండలం సీతంపల్లి గ్రామానికి చెందిన గంట రాజా గౌడ్ కుమారుడు గంట మహేష్ గౌడ్ గ్రూప్ 2 ఫలితాలలో రాష్ట్ర వ్యాప్తంగా 143 ర్యాంక్ సాధించాడు. కాగా ఇంతకీ ముందు కూడా గ్రూప్ 4 ఫలితాలలో విజయం సాధించి ప్రస్తుతం పెద్దపల్లి పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ శాఖ లో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వర్తిస్తున్నారు. పట్టుదలతో సివిల్స్ ప్రిపేర్ అయిన మహేష్ గౌడ్ మొదటి దఫా లో సివిల్స్ రాకపోవడంతో గ్రూపులో విజయం సాధించారు. జేఎన్టీయూ కళాశాలలో మైనింగ్ ఇంజనీరింగ్ పూర్తిచేసిన మహేష్ గౌడ్ ఇంటర్మీడియట్ విద్యను మంథనిలో నుంచి చైతన్య జూనియర్ కళాశాలలో చదివి ఇంటర్మీడియట్ లో జిల్లాలో ప్రథమ స్థానం సంపాదించారు. ఇప్పటికైనా సివిల్స్ సంపాదించాలని లక్ష్యంతో ప్రిపేర్ అవుతున్నట్లు మహేష్ గౌడ్ తెలిపారు. మహేష్ గౌడ్ కు డిప్యూటీ తాసిల్దార్ కానీ ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ ఉద్యోగం లభించే అవకాశం ఉంది

## అంతర్జాతీయ మానవ హక్కుల కమిషన్
### జిల్లా అధ్యక్షులుగా జహంగీర్



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట మార్చి 12 :** అంతర్జాతీయ మానవ హక్కుల కమిషన్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులుగా మహమ్మద్ జహంగీర్ నియమితులయ్యారు.రాజన్న సిరిసిల్ల జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తోట ఆగయ్య జహంగీర్ భయ్యను గురువారం బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ముస్తాబాద్ మండల, అధ్యక్షుడు బొంపెల్లి సురేందర్ రావు. కెటిఆర్ సేన రాష్ట్ర అధ్యక్షులు, మొంగని మనోహర్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు,శీలం స్వామి,తిరుపతి నాయక్ శంకర్ నాయక్, ప్రభు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## బీమా చెక్కు అందజేసిన ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 12:** మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలో గల శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ బ్రాంచ్ నందు గుండ్రెడ్డి పల్లి గ్రామానికి చెందిన తలారి దశరథ్ 10 నెలల క్రితం పాలసీ తీసుకుని గుండెపోటుతో మృతి చెందడం జరిగింది వారి కుటుంబానికి శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ సిబ్బంది ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి 6,15,000 చెక్కు ను నామిని అయినటువంటి తలారి మంగమ్మకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏజియం సతీష్ కుమార్ డిఎం శ్రీనివాస్ బ్రాంచ్ మేనేజర్ రవి డెవలప్మెంట్ ఆఫీసర్ మరియు సేల్స్ ఆఫీసర్ లు ఎంప్లాయిస్ పాల్గొన్నారు.

# గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం చట్టరీత్యా నేరం

### -జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. రజిత



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మార్చి 12 :** గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం చట్టరీత్యా నేరమని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ . రజిత అన్నారు, గురువారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ . రజిత ఆధ్వర్యంలో (పిసిపి ఎన్ డి టి )గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం చట్టరీత్యా నేరం అనే కార్యక్రమం పై స్పెషల్ డ్రైవ్ లో భాగంగా ఎల్లారెడ్డిపేట మండలం అశ్విని ప్రైవేట్ హాస్పిటల్ స్కానింగ్ సెంటర్ ను మరియు పోతుగల్లు మండలంలోని తిరుమల నర్సింగ్ హోమ్ స్కాన్ సెంటర్ ను, పీపుల్స్ హాస్పిటల్ స్కానింగ్ సెంటర్ ను తనిఖీ చేయడం జరిగినది, తనిఖీలు గుర్తించబడిన లోపాలను రికార్డులను ఫామ్ ఎఫ్ ఆడిట్లను పరిశీలించి సరి చేసుకోవాల్సిందిగా నిర్వాహకులకు, రేడియాలజిస్టులకు వివరించడమైనది. ఈ కార్యక్రమంలో పి ఓ ఎం హెచ్ ఎన్ ఇంచార్జ్ డాక్టర్ సంపత్ కుమార్, డిప్యూటీ డెమో రాజకుమార్, బాలయ్య, షీ టీం కానిస్టేబుల్ రమాదేవి, డిఇఒ మహేష్ పాల్గొన్నారు.

# మండల విద్యాధికారి చర్యలు తీసుకోవాలి



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట మార్చి 12 :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంతో పాటు పలు గ్రామాలలోని ప్రభుత్వ హైస్కూల్ లలో గిఫ్ట్ ఏ స్మైల్ కింద పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, సిరిసిల్ల ఎంఎల్యే కేటీఆర్ చిత్రాలతో ముద్రించిన ప్యాడ్లను బిఆర్ఎస్ పార్టీ నాయకులు పంపిణీ చేస్తున్నా రని ఎల్లారెడ్డిపేట విద్యా అధికారి కృష్ణహరి కి చరవాణిలో మండల మహిళా మోర్చా నాయకురాలు దాసరి పూర్ణిమ వివరణ కోరుతూ ఫిర్యాదు చేశారు , ఈ మేరకు తప్పకుండా చర్యలు తీసుకుంటామని మాకు తెలియకుండా ఇష్టానుసారం పాఠశాలలలో ప్యాడ్లు పంపిణీ చేశారని ఆమెతో చెప్పారు. విద్యార్థిని విద్యార్థులకు రాజకీయ రంగు పులమకుండా చూడాలని పూర్ణిమ కోరారు. వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోకపోవడం జరుగుతుందని చరవాణిలో పేర్కొన్నారు. సామాజిక సేవలో భాగంగా పరీక్ష ప్యాడ్లు ఇస్తే తప్పేమీ లేదని కానీ ఇష్టానుసారం పరీక్ష ప్యాడ్లు వితరణ చేస్తున్నారని కావాలని ఇతర పార్టీలను ఎద్దేవా చేస్తున్నట్లుగా చేయడం మంచిది కాదని మండిపడ్డారు. ఇదే తంతుగా పని చేస్తే ఖచ్చితంగా మేము బిజెపి పార్టీ తరపున ఖండిస్తూ ,బీఆర్ఎస్ పార్టీ నాయకులను విడిచి పెట్టేది లేదన్నారు.

# ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 12:** ముత్తారం మండల లోని చివరి ఆయకట్టు వరకు నీటిని అందించడమే ఐటి పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మాత్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు లక్ష్యమని ముత్తారం కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు.బుధవారం వారు సాగునీటి కాలువలను పరిశీలించారు.కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ముత్తారం మండల మాజీ జెడ్పిటిసి చొప్పరి సదానందం,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొడ్డ బాలాజీ,ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మద్దెల రాజయ్య మాట్లాడుతూ మంథని ముత్తారం మండలానికి చెందిన కొంత మంది బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు సాగునీటి విషయంలో అవాకు చివాకులు మాట్లాడుతున్నారు. వారు పది సంవత్సరాలు అధికారంలో ఉండి కనీసం శ్రీపాద టు టిఎంసి ప్రాజెక్ట్ నీ కంప్లీట్ చేయలేదే అనే ఆలోచన లేకుండా పోయింది..2008 సంవత్సరంలో ఉమ్మడి రాష్ట్ర అప్పటి ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి స్వర్గీయ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మాజీ స్పీకర్ దుద్దిల్ల శ్రీపాద రావు ఆలోచనల విధానం మేరకు తనయులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు శంకుస్థాపన చేశారు. ఆ తర్వాత పది సంవత్సరాలు టిఆర్ఎస్ ప్రభుత్వంలో పుట్ట మధుకర్ అధికారంలో ఉండి పాదయాత్రల పేరుతో ప్రజలను మభ్యపెడుతూ శ్రీపాద 2 టీఎంసీ ప్రాజెక్టు పనిని నత్తనడకన కొనసాగించారు..ఈరోజు కలబొల్లి మాటలు మాట్లాడుతున్నారు.. ఉదాహరణకు దడియాపూర్ గ్రామంలో ఓ రైతు ల్యాండ్ యాక్టివేషన్ పూర్తి కాలేదని కాలువను ఆపేశాడు 10 సంవత్సరాలు అధికారంలో ఉండి రైతు తోటి సంప్రదింపులు చేయకుండా అలాగే వదిలిపెట్టిన మీరు ఈరోజు శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు ఆ రైతు తోటి మాట్లాడి ఢడియాపూర్ గ్రామ చెరువులోకి నీరు వచ్చే విధంగా కృషి చేయడం జరిగింది అని పేర్కొన్నారు. అలాగే అడవి శ్రీరాంపూర్ గ్రామానికి కెనాల్ ద్వారా సాగు నీరును విడుదల చేయడం జరిగింది కేశనపల్లి నుండి ముత్తారం వరకు అందాయి మీరు వెళ్లి చూడండి అని అన్నారు. 2 టిఎంసి నుండి రైతులకు ఎన్ని రోజులు నీరు కావాలో అన్ని రోజులు నీరు అందించండి అని శ్రీధర్ బాబు అధికారులను ఆదేశించి ఇప్పటికీ 20 రోజుల నుండి నీరు మోటార్ల ద్వారా ఇప్పించిన ఘనత శ్రీధర్ బాబు కి శ్రీను బాబు కి దక్కింది అని స్పష్టం చేశారు.ఇంకా రైతులకు ఎంత మేరకు నీరు అవసరమో పది రోజులైనా 12 రోజులైనా విడుదల చేయండి అని శ్రీధర్ బాబు ఆదేశాలు జారీ చేశారని అన్నారు.ఈ కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు గాదం శ్రీనివాస్ యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బక్కతట్ల వినీత్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చొప్పరి సంపత్,లక్కం ప్రభాకర్, కోల విజయ్ పాల్గొన్నారు.

## రిటైర్డ్ సింగరేణి కార్మికులకు పదివేల పెన్షన్ ఇవ్వాలి

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 12.** గతంలో రిటైర్డ్ అయిన సింగరేణి కార్మికులకు పదివేల రూపాయల పెన్షన్ ఇవ్వాలని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ అన్నారు. బుధవారం పార్లమెంటులో మరోసారి సింగరేణి కార్మికుల కోసం పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ గళం విప్పారు. సింగరేణి రిటైర్డ్ కార్మికుల పింఛన్ పెంచాలని డిమాండ్ చేశారు. 35 ఏళ్ల క్రితం కాకా వెంకటస్వామి గారు ప్రవేశపెట్టిన పింఛన్ స్కీమ్ కింద ప్రస్తుతం కార్మికులు కేవలం ?1500 మాత్రమే పొందుతున్నారని , ఇది పూర్తిగా అన్యాయమని పేర్కొన్నారు.

### బేగంపేటలో మంథని సీఐ
# అవగాహన సదస్సు



### -శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 12:** గ్రామాల్లో శాంతిభద్రతలకు విఘాతం కల్పిస్తే కఠిన చర్యలు తప్పవని మంథని సీఐ రాజు హెచ్చరించారు. రామగిరి మండలంలోని బేగంపేటలో బుధవారం ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో మంథని సిఐ రాజు హెచ్చరించారు.గ్రామాల్లో ఎవరైనా శాంతి భద్రతలకు ఆటంకం కల్పిస్తే వెంటనే 100(వంద)కు డయల్ చేయాలని సూచించారు. మొబైల్ ఫోన్ వినియోగంలో జాగ్రత్తగా ఉండాలని ఎవరైనా ఫోన్ లో మీ ఓటీపీలు లేదా ఎకౌంటు నంబర్ చెప్పండనే కాల్స్ కు స్పందించవద్దని సైబర్ మాయదాల్ల ఉచ్చులో పడొద్దని సూచించారు. బేగంపేటలో గంజాయి,మత్తు పదార్థాలు, గుడుంబా అమ్మినా, సేవించినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ద్విచక్ర వాహనంపై ప్రయాణించేటప్పుడు హెల్మెట్ తప్పనిసరి అని, వాహన సంబంధిత పత్రాలు లేకుంటే ఫైన్ వేసి వాహనాలను సీజ్ చేస్తామని తెలిపారు.గ్రామాల్లో పోలీస్ నిరంతరం నిఘా ఉంచి పర్యవేక్షిస్తున్నామని సిఐ రాజు భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ దివ్య కానిస్టేబుల్ శరత్ సిబ్బంది పాల్గొన్నారు.